రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలు ప్రారంభం

ఎదులాపురం, ఆగస్టు 11 : హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర జూనియర్ బాలుర జట్టు ఎంపిక పోటీలు ప్రారంభమయ్యాయి. వీటికి ఆదిలాబాద్ జిల్లా హాకీ సంఘం కార్యదర్శి, రాష్ట్ర సంఘం సభ్యులు కె.పార్థసారథి పరిశీలకుడిగా హాజరయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా తరలివచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోక్యో, పారిస్ ఒలింపిక్స్ క్రీడల్లో భారత హాకీ జట్టు వరుసగా కాంస్య పతకాలు సాధించడంతో దేశంలో హాకీ ఆటకు మరింత ఆదరణ పెరిగిందన్నారు. కార్యక్రమంలో హాకీ సంఘం రాష్ట్ర కార్యదర్శి భీం సింగ్, సెలెక్టర్లు సురేందర్ సింగ్, వేణుగోపాల్ పాల్గొన్నారు.

లింగి గ్రామానికి నిధులు మంజూరు

కుభీర్/భైంసాటౌన్, ఆగస్టు 11 : కుభీర్ మండలంలోని లింగి గ్రా మంలో భూగర్భ జలాలు అడుగంటి పోవడంతో తీవ్ర నీటి సమ స్య నెలకొంది. నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతూ కొన్ని రోజుల క్రితం గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి వినతి పత్రం అందజేశారు. స్పందించిన మాజీ ఎమ్మెల్యే సమ స్యను జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లగా రూ. 10ల క్షలు ఎస్‌డీఎఫ్ నిధులు మంజూరయినట్లు ఆయన తెలిపారు. మాజీ సర్పంచ్ లాయవత్ సాయినాథ్, గ్రామస్తులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్టీసీలో 'లక్కీడ్రా'

భైంసా, ఆగస్టు 11 : భైంసా ఆర్టీసీ ఆధ్వర్యంలో డీలక్స్ బస్సులో ప్రయాణించే వారికి ప్రతి 15 రోజులకు ఒకసారి లక్కీ డ్రా నిర్వ హిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ హరిప్రసాద్ ఆదివారం ఒక ప్రక టనలో పేర్కొన్నారు. అయితే ప్రయాణికులు డీలక్స్ బస్సులో ప్రయాణించే సమయంలో తీసుకున్న టికెట్ వెనుకాల పేరు, ఫోన్ నెంబరు రాసి బస్సులో ఉన్న లక్కీ డ్రా బాక్స్‌లో వేయాలని సూచించారు.

స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో వైద్యశిబిరం

ఎదులాపురం, ఆగస్టు 11: పట్టణంలోని బంగారిగూడలోని ప్రభుత్వ పాఠశాలలో బెస్ట్ ఫ్రెండ్స్ హెల్ప్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వ ర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. నేతాజీ చౌక్‌లోని ప్రైవేట్ ఆసుపత్రి వైద్యులు నివిధేత రెడ్డి, ఆదర్శ రెడ్డిలు 386 మంది చిన్నపిల్లలకు కంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు అందజేశారు.

ఆలయంలో మహా బలిపీఠం ప్రతిష్ఠాపన

ఎదులాపురం, ఆగస్టు 11 : ఆదిలాబాద్‌లోని బెల్లూరి అయ్యప్ప స్వామి ఆలయంలో మహా బలిపీఠం ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం ప్రత్యేక పూజల చేశారు. ఆలయ ధ్వజస్తంభం వద్ద మహా బలిపీఠం ప్రతిష్ఠాపన జరిపారు. ఆలయ కమిటీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు సూర్యకాంత్ ,రవీం దర్, భక్తులు వెంకటి ,శ్రీనివాస్ ఉన్నారు.

దొరికిన సెల్‌ఫోన్ అప్పగింత

ఎదులాపురం, ఆగస్టు11 : జిల్లా కేంద్రంలోని బొక్కలగూడకు చెందిన ఒవైస్ అనే వ్యక్తి స్థానిక రిమ్స్ ఆసుపత్రిలో సెల్‌ఫోన్ పొగొట్టుకున్నారు. ఆసెల్ ఫోన్ రిమ్స్ సెక్యూరిటి గార్డు నర్సింగ్‌కు లభించగా అందులోని సెల్ నంబర్ ద్వారా ఫోన్ పోగొట్టుకున్న ఒవైస్‌ను పిలిచి పోలీస్ అవుట్‌పోస్టు కానిస్టేబుల్ వెంకటేశ్ అంద జేశారు.

సెల్ టవర్ ఏర్పాటు చేయండి

కుంటాల, ఆగస్టు 11 : మండలంలో సెల్ టవర్ ఏర్పాటు చేయాలని జిల్లా నాయకుడు జీవీ రమణారావు ఎంపీ నగేశ్‌ను కోరారు. మారుమూల గ్రామాలకు సెల్ టవర్ సిగ్నల్స్ అందక ఇబ్బందులు పడుతున్న సమస్యను ఇటీవల ఆదిలాబాద్ ఎంపీ నగేశ్‌కు కలిసి విన్నవించినట్లు తెలిపారు. ఆదివారం విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని దౌనెల్లి, దౌనెల్లి తండాలకు బీఎస్ ఎన్‌ఎల్ సెల్ టవర్‌ను ఏర్పాటు చేయాలని ఎంపీని కోరారు. సమావేశంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు తాటి శివ, పీస రమేష్, మధుసూదన్ రావు, దోనిగాం రాజు, జక్కుల దత్తు, తది తరులు ఉన్నారు.

దర్శకుడు ఆకాశ్‌రెడ్డికి సన్మానం

ఎదులాపురం, ఆగస్టు 11 : అలానాటి రామచంద్రుడు సిని మా డైరెక్టర్ చిల్కురి ఆకాశ్‌రెడ్డిని ఆదివారం విద్యానగర్‌లోని ఆయన నివాసంలో మాల సంఘం నాయకులు ఘనంగా సత్కారిం చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ ప్రకాష్, నాయకులు సింగరి అశోక్ , బేర దేవన్న, మేకల మల్లన్న, సూరం భగవాన్, బోండ్ల మల్లయ్య, దాసరి బాబన్న, పాశం రాఘవేంద్ర, ముచ్చ రఘు, రాళ్ల బండి శంకర్ పాల్గొన్నారు.

మొక్కలు నాటి రక్షించాలి..

ఇచ్చోడ, ఆగస్టు 11: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించా లని సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు అన్నారు. ఆదివారం సిరికొండ మండలకేంద్రంలోని శివాలయంలో, ప్రభుత్వ పాఠ శాలలో, హనుమాన్ మందిరాల్లో సనాతన ధర్మ సేవా సమితి సభ్యులు మొక్కలు నాటారు. కార్యక్రమంలో పెంటన్న, మల్లేష్, కృష్ణమూర్తి, నడిపి మల్లేష్, మహేష్, దత్తు సందీప్, ప్రకాష్ పటేల్, లక్ష్మణ్ పటేల్, కిషన్ పటేల్ పాల్గొన్నారు.

శ్రావణ భజనకీర్తనలు

భీంపూర్, ఆగస్టు 11 : శ్రావణమాసం నేపథ్యంలో మండలం లోని అన్ని గ్రామాల ఆలయాలలో రాత్రి భజనకీర్తనలు కొనసా గిస్తున్నారు. కరంజి(టి) రామాలయంలో స్థానిక తెలుగు, మరాఠీ, దేవదత్త భజన మండళ్లు రోజూ ఆధ్యాత్మిక చింతన చేస్తు న్నాయి. పొలాల అమావాస్య వరకు ఇవి కొనసాగిస్తారు. బొడగ పండుగ రోజు శ్రావణదీక్షలు విరమిస్తారు.

డెంగీపై అవగాహన

లోకేశ్వరం, ఆగస్టు 11 : మండల కేంద్రంలో బస్టాండ్‌లో ఆదివారం డప్పు కళాకారులు, వైద్య సిబ్బంది డెంగీ జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తతో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా ఉంచడం వల్ల దోమలు వ్యాప్తిని నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి, వైద్య సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

మాజీ మంత్రికి పరామర్శ

జైనథ్, ఆగస్టు 11 : రాష్ట్ర మాజీ మంత్రి జోగు రామన్న పెద్దఅన్న జోగు పోతారెడ్డి ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న ఎంపీ నగేష్ బీజేపీ నాయకులతో కలిసి మండలంలోని దీపాయిగూడలోని వారి స్వగృ హానికి వెళ్లి జోగు రామన్నను, వారి కుటుంబ సభ్యులను పరా మర్శించారు.

బాధిత కుటుంబాలకు ..

తలమడుగు, ఆగస్టు 11 : మండలంలోని సాయిలింగి గ్రామానికి చెందిన గోలి శ్రీనివాస్ ఇటీవలే మృతి చెందారు. ఆదివారం విషయం తెలుసుకున్న మాజీ ఎంపీపీ గోక గణేష్ రెడ్డి వారి స్వగృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన అప్ప దశరథ్ మృతి చెందడం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ కల్యాణం లక్ష్మి రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ వెంకన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగారం పాల్గొన్నారు.

తైక్వాండో పోటీల్లో ప్రతిభ

రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు

ఎదులాపురం, ఆగస్టు 11 : జోగులాంబ గద్వాలలో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాం డో ఛాంపియన్ షిప్ పోటీల్లో జిల్లా విద్యార్థు లు ప్రతిభ కనబరిచారు. సీనియర్ కోచ్ అన్నా రపు వీరేష్, విద్యార్థులు శివకుమార్, వణిత రాథోడ్, ఆర్ దివ్య తైక్వాండోలోని ఆయా విభాగాల పోటీల్లో పాల్గొని నాలుగు రజతా లు, ఒక కాంస్య పతకం సాధించారు. వీరు అక్టోబర్‌లో ఆగ్రాలో నిర్వహించే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని, రాష్ట్ర తై క్వాండో సంఘం అధ్యక్ష, కార్యదర్శు లు శ్రీని వాస్, శ్రీహరి, సంతోష్, టెక్నికల్ కమిటీ చైర్మ న్ వెంకటస్వామి తెలిపారు. విజేతలను సహ తైక్వాండో క్లబ్ బాధ్యులు అభినందించారు.

మార్వాడి సమాజ్ సభ్యుల కావటి యాత్ర

పెన్‌గంగా నీటిని కావటి యాత్ర తీసుకువస్తున్న మార్వాడీలు

జైనథ్, ఆగస్టు 11 : మండల సరిహద్దులోని పెన్ గంగా నది ద్వారా మార్వాడి సమాజ్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్య క్రమంలో మార్వాడి సమాజ్ సభ్యులు, మహి ళలు పాల్గొన్నారు.

ఘనంగా అన్నాభావు సాటే జయంతి

అన్నభావుసాటే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎదులాపురం, ఆగస్టు 11 : ఆదిలాబాద్ పట్టణంలోని సుభాష్‌నగర్‌లో సాహిత్య సామ్రాట్ డాక్టర్ అన్నాభావు సాటే జయంతి ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహించా రు. అన్నాభావు సాటే చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కాంబ్లే ఉద్దవ్ అనంతరం తొలిదశ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పాల్గొన్నా గైక్వాడ్ సురేశ్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకు లు సురేందర్ వాసుదేవ్, డికే.నాందేవ్, భట్లాడే సూర్యకాంత్, తదితరులు ఉన్నారు.

తానూర్, ఆగస్టు 11 : మండలంలోని ఉమ్రి(కే) గ్రామంలో అన్నబావుసాటే 104వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఉత్తం బాలేరావు మాట్లాడుతూ యువత చెడు వ్యస నాలకు దూరంగా ఉండి సన్మార్గంలో నడవా లని అన్నారు. అన్నబావుసాటేకు భారతరత్న అవార్డు ఇవ్వాలని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మంలో నాయకులు బాపేట్టి రాజన్న, చంద్ర కాంత్‌యాదవ్, గోవిందపటేల్, పోతరెడ్డి, ఉపాధ్యక్షుడు చంద్రబాన్ ఉన్నారు.

ఎమ్మెల్యే రామారావుపటేల్ పర్యటన

కల్వర్టును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

తానూర్, ఆగస్టు 11 : మండలంలోని ఎల్వత్ గ్రామంలో ఎమ్మెల్యే పవార్ రామారా వుపటేల్ ఆదివారం పర్యటించారు. గ్రామం లోబుల్లెట్‌పై తిరుగుతూ సమస్యలను తెలుసు కున్నారు. గ్రామస్థులతో కలసి రోడ్లను పరిశీ లించారు. ఎల్వత్ నుంచి కర్బాల వెళ్లే రోడ్డు వర్షాలకు దెబ్బతినడం ఆ వైపు రాక పోకలు నిలిచేపోయే అస్కారం ఉంది. తక్షణమే మర మ్మతులు చేపట్టాలని అధికారులకు ఆదేశిం చారు. ఇక్కడ బీజేపీ నాయకులు శివాజీప టేల్, మాజీ సర్పంచులు చక్రధర్‌పటేల్, సిందే హన్మంతు, అశోక్, సురేశ్ ఉన్నారు.

రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

భైంసా, ఆగస్టు 11 : కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని బీఎస్పీ నిర్మల్ జిల్లా ఇన్‌చార్జి అడ్వకేట్ జగన్ మోహన్ ఆది వారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రభు త్వాలు ఎన్నికలు అయ్యాక రైతులను మోసం చేస్తున్నాయని అన్నారు. పాత రుణాలు మాఫీ చేసి కొత్త రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఉపాధిహామీ పనులను వ్యవసాయ రంగానికి అనుసంధా నం చేయాలని అన్నారు. కార్పొరేట్ శక్తులకు వేల కోట్లు రుణమాఫీ చేస్తున్న కేంద్ర రైతులకు రావాల్సిన పథకాలన్నీ రద్దు చేయడం చాలా దారుణమన్నారు.

గిరి గ్రామాలాభివృద్ధికి కృషి

మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి

తాంసి, ఆగస్టు 11 : మండలంలోని గిరి గ్రామాలాభివృద్ధికి కృషి చేస్తామని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి అన్నారు. అట్నంగూడ నూతన గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆదివారం ఆత్మీయ సన్మాన కార్యక్రమం గ్రామస్తులు నిర్వహించారు. గ్రామపంచా యితీ ఏర్పాటుకు కృషి చేసిన నాయకులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సురకుంటి మంజుల శ్రీధర్ రెడ్డి, నాయకులు నరేష్, రామన్న యాదవ్, ధనుంజయ్, సంగీత్, సునీల్ పాల్గొన్నారు.

మాదిగల ప్రదర్శనను విజయవంతం చేయాలి

మాట్లాడుతున్న ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్

ఎదులాపురం, ఆగస్టు 11 : ఈనెల 13న హైదరాబా ద్‌లో నిర్వహించనున్న మాదిగల ప్రదర్శన, మందకృ ష్ణకు ఘనస్వాగతం పలికేందుకు తరలివచ్చి విజయ వంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఆరెల్లి మల్లేశ్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్విపర్ కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు అధికా రాన్ని కల్పిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాను అన్నారు. అలాగే ఈనెల 13న ఢిల్లీ నుంచి మందకృష్ణ హైదరాబాద్‌కు వస్తున్నందున ఈ నేపథ్యంలో లక్ష డప్పులతో లక్షలాది మందితో భారీ ర్యాలీ ప్రదర్శన నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎమ్మార్పీఎస్, మాదిగ ఉప కులాల ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలు పునిచ్చారు. కార్యక్రమంలో ఉప్పరి సురేశ్, ఈర్గల శ్రావణ్, ఇజ్జగిరి అనిల్, పతమేష్, ఒరగంటి సతీశ్, మంతెన వెంకటేశ్, మురళీ, మల్యాల శివకృష్ణ, ముల్కల ఆకాంక్ష, ఉప్పరి అజయ్, నరేశ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉట్నూర్ రూరల్, ఆగస్టు 11: ఈ నెల 13న ఎమ్మార్పీస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగకు స్వాగతం పలక డానికి నాయకులు తరలిరావాలని నాయకుడు బాలాజి అన్నారు. ఆదివారం మండలంలోని శ్యాంపూర్ గ్రామం లో మందకృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాందాస్, అశోక్, కేశవ్, యువరాజ్, దత్త, అనందరావు, రాహుల్, విశాల్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

తలమడుగు, ఆగస్టు 11 : ఏబీసీడీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి సాధించు కున్న సందర్భం గా ఈనెల 13న హైదరాబాద్‌లో నిర్వ హించే విజయోత్సవ సభ ను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ అన్నారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావే శంలో ఆయన మాట్లాడారు. ఈ సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు ఆశన్న, గంగన్న, అశోక్, ప్రసాద్, వినోద్, ఊశన్న, అఖిలేష్, వినయ్, తరుణ్, సతీష్ పాల్గొన్నారు.

బంగ్లాదేశ్ హిందువులను రక్షించాలి

ర్యాలీగా వస్తున్న నాయకులు

ఉట్నూర్, ఆగస్టు11: బంగ్లాదేశ్‌లో హిందువు లను రక్షించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ అన్నారు. ఆదివారం స్థానిక అంబేద్కర్ చౌక్‌లో బంగ్లాదేశ్‌లో హిందువుల మారణఖాం డపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంగ్లాదేశ్‌లో మొదట రిజర్వేషన్ రద్దుపై విద్యార్థుల రూపంలో ఉద్యమాలు ప్రారం భమయ్యాయన్నారు. వెంటనే కేంద్రం స్పందించి హిందువలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్, వెంకటేష్, రవి, హరిప్రసాద్, బొడ్డు కిరణ్, సతీష్, మదు కర్, రాజేశ్వర్; దేవిదాస్, ఉపేందర్, శేషారావు, నాయకులు ఉన్నారు.

బైక్ ర్యాలీ ..

మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ రాష్ట్ర నాయకులు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ భారతదేశం పుణ్యభూమి అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండేరి రమేశ్, బింగి వెంకటేష్, కాల్వ రవి, టేకం హరిప్రసాద్, బొడ్డు కిరణ్, సతీష్, మధుకర్, సాడిగే రాజేశ్వర్, దేవిదాస్, ఉపేందర్, రాథోడ్ శేషారావు, కార్యక ర్తలు, యువత పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి, ఆగస్టు 11 : మండలంలోని గ్రామా ల్లో నేడు(సోమవారం)నిర్వహించే తిరంగా బైక్ యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు ఆరేల్లి రాజలింగు పిలుపుని చ్చారు. ఆదివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లా డుతూ. ఆజాదికా అమృత్ మోహోత్సవ్ కార్యక్ర మంలో భాగంగా కేంద్రప్రభుత్వం నిర్దేశించిన హర్ గర్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని మండ లంలోని అన్ని గ్రామాల్లో నిర్వహిస్తున్నామన్నా రు. కార్యక్రమంలో నాయకులు కనక తుకారాం, రాథోడ్ భీంరావ్, మస్కే రాజ్‌వర్ధన్, కోవ రాజే శ్వర్, కనక హనుమంత్‌రావ్, మెస్రం తుకారాం, పెందూర్ గణేష్, రాజేశ్వర్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నర్సాపూర్ (జి), ఆగస్టు 11: మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల తండ్రి ఇంటి నుంచి వెళ్లిపోవడం, తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో అనాధలైన పిల్లలు ప్రవంతి, స్వప్న లకు ఆదివారం లయన్స్‌క్లబ్ నిర్మల్ వారి ఆధ్వ ర్యంలో రూ. 17 వేలు అందజేశారు. అదేవి ధంగా నవీన్ కళా డ్రెస్సెస్ నిర్మల్ ప్రొప్రైటర్ వారు ఒక్కొక్కరికి 5 డ్రెస్‌లను అందజేశారు. ఇందులో లయన్స్‌క్లబ్ నిర్మల్ సీనియర్ సభ్యులు ఎంబడి నరేశ్, అధ్యక్షుడు కూనింటి చంద్రమోహన్, లయ న్స్‌క్లబ్ సభ్యులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

సామూహిక కుంకుమార్చన

ముథోల్, ఆగస్టు 11: మండల కేంద్రమైన ముథోల్‌లోని శ్రీ పశుపతినాథ్ శివాలయంలో ఆదివారం శ్రీ ఆదిశంకరాచార్య భగన్నామ సంకీర్తన వారి ఆధ్వర్యంలో ప్రణీత్ మహారాజ్ చేతుల మీదుగా సామూహిక కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది ముత్తైదువులచే సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. సంతానప్రాప్తి, విద్య అష్టైశ్వర్యాలు పొందుతారని ప్రణీత్ మహారాజ్ పేర్కొన్నారు. పాడిపంటలు సమృద్ధిగా పండి ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని భగవంతుని కోరుకున్నారు.

బాలుడిని తండ్రికి అప్పగించిన ఎస్‌ఐ

కుభీర్, ఆగస్టు 11 : మండలంలోని రాజురా గ్రామం వద్ద పోలీసులను చూసి భయపడుతున్న బాలుడిని అనుమానం వచ్చి వివరాలు తెలుసు కుని ఆదివారం తల్లిదండ్రులకు అప్పగించారు. భైంసా మండలం సుంక్లి గ్రామానికి చెందిన ఉమాకాంత్ (10) చదువుపై ఇష్టం లేక ఇంటి నుంచి శనివారం ఎవరికి చెప్పకుండా బయలు దేరి కుభీర్ శివారులో తిరుగుతుండగా ఆదివారం ఉదయం కుభీర్ ఎస్సై రవీందర్ పోలీసు వాహ నంలో పార్డి(బీ) వైపు వెళ్తుండగా అనుమానం వచ్చి వాకబు చేయగా అడ్రసు సరిగా చెప్పక పోవ డంతో బాలుడి ఫోటోను సోషల్ మీడియాలో పలు గ్రూపుల్లో పెట్టారు. దీంతో బాలుడి ఫోటో వైరల్‌గా మారడంతో సుంక్లి గ్రామానికి చెందిన బాలుడి తండ్రి మాధవ్‌రావు పోలీస్ స్టేషన్‌కు వచ్చారు. ఆధారాలన్నీ పరిశీలించి బాలుడికి తండ్రికి కౌన్సెలింగ్ అనంతరం బాలుడిని సాయంత్రం తండ్రికి అప్పగించారు.

కలుపు నివారణ పనులు

భీంపూర్, ఆగస్టు 11 : వర్షాలు తగ్గి వాతావ రణం అనుకూ లిస్తుండటంతో రైతులు చేలలో పనులు కొనసాగిస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాల శివారు చేలలో పత్తి,కంది, జొన్న తది తర పంట మొక్కలలో కలుపు నివారణ పనులు చేస్తున్నారు.

ఐతారం ముచ్చట్లు సమ్మేళనం

కవితలు వినిపిస్తున్న కవులు

ఎదులాపురం, ఆగస్టు 11 : ఆదిలాబాద్ పట్టణం లో ఆదివారం రాత్రి ఐతారం ముచ్చట్లు వేదికగా కవి సమ్మేళనం నిర్వహించారు. ప్రస్తుత జాతీయ, అంతర్జాతీయ అంశాల గురించి కవితలు వినిపిం చారు. కార్యక్రమంలో కవులు డాక్టర్ ఉదారి నారాయణ, కొండా సాయిప్రియ, నారాయణ గౌడ్, సామల వీరన్న, గంగన్న, బాబన్న, శైలజ, లక్ష్మినారాయణ, రిజ్వాన్ పాల్గొన్నారు.

మద్యానికి బానిసై ఆత్మహత్య

కుభీర్, ఆగస్టు 11 : మండలంలోని వీరేగాంవ్ గిరిజన తాండకు చెందిన రాథోడ్ అర్జున్(46) వృత్తిరీత్యా డ్రైవర్. కూతురుకు పెళ్లి చేయాలని దీనికి లక్షల్లో ఖర్చు అవుతుందని గత కొంత కాలంగా మద్యానికి బానిసయ్యాడు. మద్యం మత్తులో రోజు ఇంటికి వస్తున్న ఆయనను భార్య పిల్లలు ఎందుకు తాగుతున్నావని అడిగితే నాద గ్గర డబ్బులు లేవు కూతురు పెండ్లి ఎలా చేయా లని అంటుండేవాడు. ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో మద్యం మత్తులో ఇంట్లో పురు గుల మందు తాగాడు. వాంతులు చేసుకోవ డంతో గమనించిన కుటుంబ సభ్యులు భైంసా ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా మార్గమ ధ్యంలో మృతి చెందినట్లు వారు తెలిపారు. మృతుడి భార్య రాథోడ్ సవితాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీందర్ తెలిపారు.

నేడు దివ్యాంగుల బస్‌పాస్ మేళా

నిర్మల్‌అర్బన్/కడెం, ఆగస్టు 11 : మండల కేంద్రంలో నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు అర్హులైన దివ్యాంగులకు ప్రయాణంలో 50శాతం రాయితీతో బస్ పాస్‌లను అందజే స్తున్నట్లు నిర్మల్ డిపో మేనేజర్ ప్రతిమారెడ్డి తెలిపారు. అర్హులైన దివ్యాంగులు సదరం సర్టిఫికేట్ జిరాక్స్, ఆధార్‌కార్డు జిరాక్స్, ఒక పాస్ పోర్ట్ సైజ్ జిరాక్స్‌తో పాటు రూ 50 రూపాయాలతో మండల ప్రజా పరిషత్ కార్యాలయానికి రావాలని సూచించారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

నిర్మల్ అర్బన్, ఆగస్టు 11 : నిర్మల్ పట్టణంలోని సెయింట్ థామస్ పాఠశాలలో టీం విమలాకర్ ఫౌండేషన్ అండ్ కిమ్స్ సన్‌షైన్ హైదరాబాద్ వారి సహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత జీర్ణ వ్యవస్థ మొబైల్ స్క్రీనింగ్ క్యాంపునకు జిల్లా నలుమూలల నుంచి 500 మంది రోగులకు దాదాపు 16 రకాల జీర్ణ వ్యవస్థ పరీక్షలు, ఎనిమిది రకాల రక్త పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు విమలాకర్ రెడ్డి, రోహన్ రెడ్డి, దినేశ్‌రెడ్డి, గౌరాంగ్, మహేశ్, వరుణ్ తదితరులున్నారు.

రూ.50వేల చెక్కు అందజేత



రూ. 50వేల చెక్కును అందజేస్తున్న 1997-1998 బ్యాచ్ మిత్రులు

లక్ష్మణచాంద, ఆగస్టు 11 : మండలంలోని రాచాపూర్ గ్రామానికి చెందిన సాయన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం 1997-1998 సంవత్సరం పదో తరగతి బ్యాచ్ మిత్రులు అండగా నిలిచారు. ఆదివారం రూ.50 వేలు చెక్కును మిత్రుడు కుటుంబానికి అందజేశారు. ఇందులో అశోక్, గోవర్ధన్, రమణ, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

రెండో జత దుస్తులు అందించాలి

నిర్మల్ అర్బన్, ఆగస్టు 11 : ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రెండో జత దుస్తులను గడువు తేదీలోగా అందిం చాలని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి అన్నారు. మండ లాలకు చేరిన వస్త్రాన్ని అధికారులు పరిశీలించుకోవాలన్నారు. క మ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి ప్రవీణ్ పాల్గొన్నారు.

విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యవర్గం ఎన్నిక

అధ్యక్షుడు జాదవ్ విఠల్

నిర్మల్ అర్బన్, ఆగస్టు 11 : నిర్మల్ జిల్లా విశ్వహిందూ పరి షత్ కార్యవర్గాన్ని ఇటీవల కా మారెడ్డిలో నిర్వహించిన తెలం గాణ ప్రాంత సమావేశాల్లో నిర్వ హకులు కార్యవర్గాన్ని ప్రకటిం చారు. నిర్మల్ జిల్లా అధ్యక్షుడిగా జాదవ్ విఠల్, కార్యదర్శిగా మూర్తి ప్రభాకర్, ఉపాధ్యక్షు డిగా చింతకుంట శ్రీనివాస్, వెంక టేష్, సాదం ఆనంద్, సహకార్యదర్శులుగా నవీన్, రాకేష్, కోశా ధికారిగా అనిల్, మహిళా ప్రముఖ్ దేవి ప్రియా, దుర్గావాహిని ప్రముఖ్ పల్లవి, మఠ మందిర్ ప్రముఖ్ జాన్‌కోట్ బాబురావు, న్యాయ సలహా ప్రముఖ్ నరేందర్, సత్సంగ్ ప్రముఖ్ సురేష్, జిల్లా బజరంగ్ దళ్ ప్రముఖ్ ప్రణయ్, సహ ప్రముఖ్ నరేష్, గోరక్ష